క్లుప్తంగా

కదిరి డిపోకు అవార్డుల పంట

కదిరి అర్బన్: గణతంత్ర దినోత్సవాలను పురస్కరించుకుని అందించే అవార్డులు అధిక సంఖ్యలో స్థానిక ఆర్టీసీ డిపో ఉద్యోగులను వరించాయి. ఉత్తమ డిపో మేనేజర్‌గా మైనోద్దీన్, అసిస్టెంట్ మేనేజర్ (ట్రాఫిక్) హారిత, అసిస్టెంట్ ఇంజినీర్ రామకృష్ణ, ట్రాఫిక్ సూపర్‌వైజర్ ఉత్తన్న, కండక్టర్ తోట శ్రీధర్ అవార్డులకు ఎంపికయ్యారని అసిస్టెంట్ మేనేజర్ హరిమోహన్ తెలిపారు. గురువారం కలెక్టర్ చేతుల మీదుగా అవార్డులు తీసుకోనున్నారని పేర్కొన్నారు. ఈ విషయంపై డిపో ఉద్యోగులు సంతోషం వ్యక్తం చేశారు.

కూరగాయల మార్కెట్‌లో షెడ్లకు బహిరంగ వేలం

• రూ.1,88,200 ఆదాయం

ధర్మవరం: పట్టణంలో నూతనంగా నిర్మించిన కొత్త కూరగాయల మార్కెట్ షాపింగ్ కాంప్లెక్స్‌లోని బ్లాక్ నెంబర్-3లో 36 షెడ్లకు నెలసరి అద్దె ప్రాతిపదికన బహిరంగ వేలాన్ని బుధవారం మున్సిపల్ అధికారులు నిర్వహించారు. తక్కువ అద్దెతో మొత్తం 36 షెడ్లకు రూ.49,184 నిర్ణయించగా చిరు వ్యాపారులు వేలంపాటలో ఒక్కో షెడ్‌కు ఒక్కో ధరతో వేలం పాట పాడి దక్కించుకున్నారు. మొత్తం 36 షెడ్లకు రూ.1,88,200 పాడారు. దీంతో మున్సిపాలిటీకి ఆ మేరకు ఆదాయం వచ్చింది. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున, వైస్ చైర్మన్లు భాగ్యలక్ష్మి, పెనుజూరు నాగరాజు, అసిస్టెంట్ కమిషనర్ మధుసూదన్‌రెడ్డి, కౌన్సిలర్లు శివ, అత్తర్ జిలాన్‌బాషా, డీఈ ఒన్నూర్‌స్వామి తదితరులు పాల్గొన్నారు.

హోంగార్డ్స్‌తో 'ప్రజాదర్బార్'

పుట్టపర్తి అర్బన్: జిల్లా హోంగార్డ్స్‌తో సదరన్ రీజియన్ హోంగార్డ్స్ కమాండెంట్ మహేష్‌కుమార్ బుధవారం ప్రజాదర్బార్ నిర్వహించారు. సమస్యలను ఉన్నతాధికారులకు తెలియజేసి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. అనంతరం జిల్లా పోలీస్ కార్యాలయంలోని హోంగార్డ్స్ కార్యాలయంలో రికార్డులను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ విధి నిర్వహణలో ఎటువంటి అలసత్వం ప్రదర్శించరాదన్నారు. కార్యక్రమంలో ఏఆర్ అడ్మిన్ ఆర్ఐ టైటాస్, హోంగార్డు ఆర్ఐ శ్రీశైలంరెడ్డి, ఏఆర్ఎస్సై శ్రీరాములు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతి గడపకూ సంక్షేమ ఫలాలు



పథకాల లబ్ధిదారులకు బ్రోచర్ అందజేస్తున్న కేతిరెడ్డి వెంకటకృష్ణారెడ్డి

ముదిగుబ్బ: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతి గడపకూ సంక్షేమ పథకాలను అందిస్తున్నారని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి సోదరుడు కేతిరెడ్డి వెంకటకృష్ణారెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని మర్తాడు గ్రామంలో స్థానిక నాయకులతో కలిసి గుడ్‌మార్నింగ్ కార్యక్రమాన్ని చేపట్టారు. సంక్షేమ పథకాలను వివరిస్తూ వారికి అందిన లబ్ధిని బ్రోచర్ ద్వారా తెలియజేశారు. సమస్యలను గ్రామస్తులతో అడిగి తెలుసుకొని పరిష్కారానికి చర్యలు చేపట్టారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల ఇన్‌చార్జ్ ఇందుకూరి నారాయణరెడ్డి, సర్పంచ్ శివారెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు వెంకటేశ్, భాస్కర్‌రెడ్డి, వాసుదేవరెడ్డి, నారాయణరెడ్డి, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల లబ్ధిదారులకు న్యాయం చేయాలి

ధర్మవరం: ఇళ్ల లబ్ధిదారులకు న్యాయం చేయాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ తెలిపారు. ధర్మవరం పట్టణంలోని తుంపర్తి లేఅవుట్‌లో జరుగుతున్న ఇళ్ల నిర్మాణాలను బుధవారం సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ పరిశీలించారు. ప్రభుత్వం ఇస్తున్న రూ.1.80లక్షలు సరిపోదని, రూ.5 లక్షలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. మౌలిక సదుపాయాలు కల్పించాలని, వెంటనే బిల్లులు అకౌంట్‌లో పడేలా చూడాలని తెలిపారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు మధు, జింక చలపతి, కాటమయ్య, జేవీ రమణ, తదితరులు పాల్గొన్నారు.

మంచి నాయకుడిని ఎన్నుకుందాం



ధర్మవరంలో నూతన ఓటరు గుర్తింపు కార్డులు అందిస్తున్న ఆర్డీఓ



ఎన్పీ కుంట ప్రభుత్వ పాఠశాలలో ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థులు



బుక్కపట్నం డిగ్రీ కళాశాలలో ప్రతిజ్ఞ చేయిస్తున్న అధ్యాపకులు

• నూతన ఓటర్లకు అధికారుల పిలుపు

ధర్మవరం అర్బన్: కొత్తగా ఓటు హక్కు పొందిన యువత మంచి నాయకుడికి ఓటు వేసి ఎన్నుకోవాలని అధికారులు పిలుపునిచ్చారు. ధర్మవరం, పుట్టపర్తి, కదిరి, రాప్తాడు నియోజకవర్గాల్లో బుధవారం జాతీయ ఓటరు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కొత్తగా ఓటరుగా నమోదు చేసుకున్న వారికి ధర్మవరం ఆర్డీఓ కార్యాలయంలో ఆర్డీఓ తిప్పేనాయక్ ఓటరు గుర్తింపు కార్డులను పంపిణీ చేశారు. డిక్షనరీ, పెన్నులను అందించారు. 18 సంవత్సరాలు దాటిన ప్రతిఒక్కరూ ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. డివిజినల్ పరిపాలన అధికారి ఖతిజున్‌ఖుబ్రా, ఆర్డీఓ కార్యాలయ సిబ్బంది వరప్రసాద్, ఎన్నికల సిబ్బంది రాజ్‌కుమార్, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

ఓటు హక్కు వినియోగించుకోవాలి

ధర్మవరం అర్బన్: యువతీ, యువకులు ఓటు హక్కును వినియోగించుకోవాలని కేహెచ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రభాకర్‌రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ జీవన్‌కుమార్‌లు తెలిపారు. స్థానిక కేహెచ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం జాతీయ ఓటరు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. వారు మాట్లాడుతూ 18 సంవత్సరాలు వయసు దాటిన ప్రతి యువత ఓటు హక్కును ఉపయోగించుకోవాలన్నారు. అనంతరం అధ్యాపకులు, విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో అధ్యాపకులు చిట్టెమ్మ, షమీవుల్లా, పావని, కిరణ్‌కుమార్, రామ్మోహన్, ఆనంద్, పుష్పావతి, గౌతమి, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

ఓటు హక్కుపై చైతన్యం రావాలి

ఎన్పీకుంట: ఓటు హక్కుపై ప్రజల్లో చైతన్యం రావాలని తహసీల్దార్ రవినాయక్ అన్నారు. బుధవారం జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ సిబ్బందితో పాటు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులతో ఓటరు ప్రతిజ్ఞ చేయించారు. ఓటు హక్కు వినియోగించుకోవడాన్ని సామాజిక బాధ్యతగా భావించాలని, ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా కుల, మత, ప్రాంత, వర్గ విభేదాలకు తావు లేకుండా దేశ భవిష్యత్తు కోసం మంచి నాయకులను ఎన్నుకోవాలని తెలిపారు. మంచి నేతను ఎన్నుకున్నప్పుడే అభివృద్ధి జరుగుతుందని పేర్కొన్నారు. అనంతరం పలువురికి ఓటరు కార్డులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంఆర్ఐ శ్రీధర్, ఎలెక్షన్ కంప్యూటర్ ఆపరేటర్ వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతిజ్ఞ

గాండ్లపెంట: మండలంలోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో మంగళవారం జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకుని బీఎల్వోల ఆధ్వర్యంలో ఓటర్ల ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. స్థానిక ఎంఈఓ కార్యాలయం వద్ద ముగ్గులు వేసి ఉపాధ్యాయులు, విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఎంఈఓ కృష్ణానాయక్, బీఎల్వోలు రమణ, వీఆర్వో, రుక్సానా, వీఆర్ఏ మల్లికార్జునరెడ్డి, ఎంఈఓ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా ఓటరు దినోత్సవం

కదిరి అర్బన్: స్థానిక ఎస్టీఎస్ఎన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం జాతీయ ఓటరు దినోత్సవాన్ని కళాశాల ప్రిన్సిపాల్ స్మిత ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఆర్డీఓ రాఘవేంద్ర, తహసీల్దార్ నటరాజ్ హాజరై ఓటు హక్కు విలువను విద్యార్థులకు తెలియజేశారు. నూతనంగా నమోదు చేసుకున్న ఓటర్లకు గుర్తింపు కార్డులను అందజేశారు. కార్యక్రమంలో అధ్యాపకులు, రెవెన్యూ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

ఓటర్‌గా నమోదు చేసుకోవాలి

పుట్టపర్తి: ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం బుక్కపట్నం సత్యసాయి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అధ్యాపకులు విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఓటు హక్కు-ప్రాధాన్యతను వివరించారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటర్‌గా నమోదు చేసుకోవాలని సూచించారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు గొప్ప ఆయుధమన్నారు. కార్యక్రమంలో రాజనీతి శాస్త్ర అధ్యాపకులు ఓబయ్య, తదితరులు పాల్గొన్నారు.

నిర్భయంగా ఓటు వేయాలి

ఓడీ చెరువు: ప్రతి ఒక్కరూ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించు కోవాలని తహసీల్దార్ శ్రీధర్ అన్నారు. ఓటరు దినోత్సవం సందర్భంగా బుధవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఓటరు దినోత్సవాన్ని నిర్వహించారు. ఓటరు హక్కు వినియోగంపై ప్రతిజ్ఞ చేశారు. తహసీల్దార్ మాట్లాడుతూ ఓటు హక్కు మన జన్మహక్కు అన్నారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ జయమ్మ, ఏపీఓ రమణ వీఆర్వోలు లోకేశ్వరి, శ్రీలత, సుధాకర్, రమణ, సీసీ చంద్రమోహన్‌రెడ్డి, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థినులకు ముగ్గుల పోటీలు

నల్లమాడ : 13వ జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా బుధవారం తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థినులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. యువ ఓటర్లతో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం తహసీల్దార్ దేవేంద్రనాయక్, రీసర్వే డిప్యూటీ తహసీల్దార్ మల్లికార్జున విద్యార్థినులకు నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు. అలాగే మండలంలోని అన్ని పోలింగ్ బూత్‌ల పరిధిలో బీఎల్‌ఓలు ఓటర్లచే ప్రతిజ్ఞ చేయించారు. నూతనంగా ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకున్న వారికి ఈ ఎపిక్ కార్డులు అందజేశారు. కార్యక్రమంలో మండల సర్వేయర్ అంజనాదేవి, వీఆర్‌ఓలు వాసుదేవరెడ్డి, నాగరాణి, పాపారాయుడు, అంజనప్ప, లక్ష్మణ్, గ్రామ సర్వేయర్లు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

నేడు సబ్‌స్టేషన్‌కు భూమిపూజ

బత్తలపల్లి: మండలంలోని అప్పరాచెరువు గ్రామంలో గురువారం సాయంత్రం నూతనంగా 33/11 కేవీ సబ్‌స్టేషన్ నిర్మాణానికి ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి భూమి పూజ నిర్వహించనున్నట్లు వైఎస్సార్‌సీపీ జిల్లా అధికార ప్రతినిధి గుర్రం శ్రీనివాసరెడ్డి, మండల కన్వీనర్ బగ్గిరి బయపరెడ్డి తెలిపారు. బుధవారం వారు విలేకర్లతో మాట్లాడుతూ అప్పరాచెరువు చుట్టుపక్కల గ్రామాల రైతులకు, ప్రజలకు విద్యుత్ సమస్యలు తలెత్తకుండా సబ్‌స్టేషన్ నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలిరావాలని వారు పిలుపునిచ్చారు.

వైఎస్సార్ టీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

చెన్నేకొత్తపల్లి: మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల ఆవరణంలో వైఎస్ఆర్ టీఎఫ్ క్యాలెండర్లను ఆ సంఘం మండల అధ్యక్షుడు జయరామిరెడ్డి ఆధ్వర్యంలో బుధవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ గోవిందరెడ్డి, వైఎస్ఆర్‌సీపీ మండల కన్వీనర్ నర్సిరెడ్డి , వైఎస్ఆర్‌టీఎఫ్ నాయకులు లింగారెడ్డి, నాగభూషణ, రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పూర్తి స్థాయిలో టీచర్ల నియామకం

గాండ్లపెంట: మండల వ్యాప్తంగా ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో పూర్తి స్థాయిలో ఉపాధ్యాయులను నియమించినట్లు ఎంఈఓ క్రిష్ణానాయక్ బుధవారం తెలిపారు. ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు ఉన్నత పాఠశాలల్లో 3వ తరగతి నుంచి 10వ తరగతి వరకు సబ్జెక్ట్ టీచర్లను నియమించామని చెప్పారు. మండలంలోని అన్ని ఉన్నత పాఠశాలల్లో సర్దుబాటు ప్రక్రియ పూర్తి చేసినట్లు చెప్పారు. ఉపాధ్యాయులు తాహిర్‌వలీ, శివారెడ్డి, ముంతాజ్‌అలీ, అప్పిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సిఫార్సులు లేకుండానే పథకాలందాయ్

• 'గడప గడప'లో మహిళల ఆనందం



లబ్ధిదారుతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే డా.పీవీ సిద్దారెడ్డి

కదిరి: సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ఏ నాయకుడి సిఫారసు లేకుండానే తమకు సంక్షేమ పథకాల లబ్ధి చేకూరిందని పలువురు మహిళలు ఆనందం వ్యక్తం చేశారు. టీడీపీ హయాంలో ఆ పార్టీ నాయకులు చెబితేనే సంక్షేమ ఫలాలు అందేవని విమర్శించారు. బుధవారం కదిరి ఎమ్మెల్యే డా.పీవీ సిద్దారెడ్డి పట్టణంలోని 9వ వార్డులో 'గడప గడపకూ మన ప్రభుత్వం' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనకు మహిళలు హారతులు పట్టి స్వాగతం పలికారు. వార్డు కౌన్సిలర్ నాసీర్ ఎమ్మెల్యేను గజమాలతో సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే ప్రతి ఇంటికీ వెళ్లి సంక్షేమ ఫలాలు ఇంకా ఎవరికైనా అర్హులకు అందాల్సి ఉన్నాయా? అని ఆరా తీశారు. తన దృష్టికి వచ్చిన పలు సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించారు. మరికొన్ని త్వరిత గతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడారు. ఆయా సచివాలయ పరిధిలో ఉన్న సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం రూ. 20 లక్షలు చొప్పున నిధులు మంజూరు చేసిందన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఈనాడు, ఆంధ్రజ్యోతి పత్రికలు ప్రభుత్వంపై తప్పుడు వార్తలు రాస్తున్నా ప్రజలు జగన్ వెంటే ఉన్నారని ఎమ్మెల్యే గుర్తు చేశారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేనన్ని సంక్షేమ పథకాలు ఏపీలో అమలు చేస్తున్నారని వివరించారు. ఇతర రాష్ట్రాల ముఖ్యమంత్రులు సైతం ఏపీని ఆదర్శంగా తీసుకుంటున్నారని తెలియజేశారు. అవ్వా,తాతలకు ప్రతి నెలా ఒకటో తేదీనే రూ. 2,750 పింఛన్ అందజేస్తున్న రాష్ట్రం కూడా ఏపీనే అన్నారు. దీన్ని రూ. 3 వేల వరకూ పెంచుకుంటూ పోతామని చెప్పారు. గతంలో కదిరిలో మంచినీటి కోసం ప్రజలు పడుతున్న ఇబ్బందులు తాను కళ్లారా చూశానని, ప్రస్తుతం ఆ పరిస్థితి లేదన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పరికి నజీమున్నీసా, వైస్ చైర్మన్‌లు గంగాదేవి, రాజశేఖర్‌రెడ్డి, కౌన్సిలర్లు నాసీర్, జిలాన్, కిన్నెర కళ్యాణ్, ఇస్మాయిల్, మురళి, షబ్బీర్, రంగారెడ్డి, ప్రణీత్‌రెడ్డి, ఎస్‌కే వలి, షాను, రాంప్రసాద్, ఎంఎస్ ఫయాజ్, షానవాజ్, ఇలాహి, ఆవుల స్వామి, దాదాపీర్, ఖాసీం, నౌషాద్, కిష్టప్ప, రవి, వైఎస్సార్‌సీపీ నాయకులు సాదిక్, పిచ్చిలి శంకర్, తదితరులు పాల్గొన్నారు.

యోగి వేమన నాటిక పోస్టర్ల ఆవిష్కరణ

కదిరి టౌన్: ప్రజా కవి యోగివేమన జయంతిని పురస్కరించుకుని కదిరి ప్రేరణ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 28న కదిరి బాలికల జూనియర్ కళాశాల్లో యోగివేమన నాటిక ప్రదర్శన నిర్వహిస్తున్నారు. నాటికకు సంబంధించిన పోస్టర్లను బుధవారం కదిరి ఎమ్మెల్యే డాక్టర్ పీవీ సిద్దారెడ్డి ఎమ్మెల్యే కార్యాలయంలో ఆవిష్కరించారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ నాటిక ప్రదర్శనలను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో నాయకులు కిషోర్‌కుమార్‌రెడ్డి, రంగారెడ్డి, మధుసూదన్‌రెడ్డి, కోటిరెడ్డి, రామ్మోహన్‌రెడ్డి, షాకీర్ తదితరులు పాల్గొన్నారు.

మృతదేహానికి నివాళి

నల్లచెరువు: ఉబిచర్ల గ్రామానికి చెందిన సర్పంచ్ బికారిసాబ్ తండ్రి ఖాజాపీర్ (95)అనారోగ్యంతో మరణించారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే డాక్టర్ పీవీ సిద్దారెడ్డి బుధవారం గ్రామానికి విచ్చేసి ఖాజాపీర్ భౌతికకాయానికి నివాళులర్పించారు. మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయనవెంట మాజీ సమన్వయకర్త ఎస్ ఎండి ఇస్మాయిల్, నాయకులు బసిరెడ్డి డవిశ్వనాథ్‌రెడ్డి, పరికి షామీర్, పిచిలి శంకర్, తదితరులు పాల్గొన్నారు.

పేదల అభ్యున్నతే జగనన్న ధ్యేయం



సంక్షేమ లబ్ధిని వివరిస్తున్న ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి

• ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి

పుట్టపర్తి టౌన్: పేదల అభ్యున్నతే సీఎం జగనన్న ధ్యేయమని ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధి 2వ వార్డులో పెద్దబజార్, కోటవీధి ప్రాంతాల్లో గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గడపగడపకూ తిరుగుతూ ఆయా కుటుంబాలకు చేకూరిన లబ్ధిని వివరించారు. వార్డు వలంటీర్లు, కార్యదర్శుల పని తీరు అడిగి తెలుసుకొన్నారు. ఆయన మాట్లాడుతూ మూడున్నరేళ్లలో 98 శాతం హామీలు నెరవేర్చిన ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. జగనన్నకు అండగా నిలవండి మమ్మల్ని ఆశీర్వదించండి అంటూ ప్రజలకు కోరారు. చంద్రబాబు హయాంలో 45 పేజీల మేనిఫెస్టోను ప్రకటించి ఏదీ అమలు చేయకపోగా మేనిఫెస్టోనే కనిపించకుండా చేశారని విమర్శించారు. కార్యక్రమంలో కమిషనర్ వెంకటరామిరెడ్డి, నెడ్‌క్యాప్ డైరెక్టర్ మాధవరెడ్డి, మున్సిపల్ చైర్మన్ తుంగ ఓబుళపతి, వైస్ చైర్మన్‌లు, శ్రీలక్ష్మి, తిప్పన్న, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు సాయిలీల, డీసీసీబీ డైరెక్టర్ ఈశ్వర్‌రెడ్డి, పట్టణ, మండల కన్వీనర్లు రంగారెడ్డి, నరసారెడ్డి, సహకార సంఘం అధ్యక్షులు రుషీకేశవరెడ్డి, కౌన్సిలర్లు సాయిగీత, సూర్యాగౌడ్, చెరువుభాస్కర్‌రెడ్డి, ఈశ్వరమ్మ, మాజీ కౌన్సిలర్ నారాయణరెడ్డి, మాజీ మండల కన్వీనర్ గంగాద్రి, నాయకులు మల్లిఖార్జున, గోపాల్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్ల ఆవిష్కరణ

వైఎస్సార్ టీఎఫ్ నూతన క్యాలెండర్లను ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి ఆవిష్కరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి, విద్యారంగాభివృద్ధికి ఉపాధ్యాయ సంఘాలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. వైఎస్సార్ టీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి రమణారెడ్డి, ఉపాధ్యాయులు భాస్కర్‌రెడ్డి, శివయ్య, శ్రీనివాసరెడ్డి, నారాయణరెడ్డి, ప్రతాప్ తదితరులున్నారు.

సీఎం జగన్‌కే మద్దతు



ఈ చిత్రంలో కనిపిస్తున్న మహిళ పేరు అలివేలమ్మ. పుట్టపర్తిలోని 2వ వార్డు పెద్దబజార్. వైఎస్సార్ పింఛన్ కానుక కింద రూ. 82 వేలు, వైఎస్సార్ రైతు భరోసా ద్వారా రూ. 40,500, వైఎస్సార్ సున్నావడ్డీ కింద రూ. 818, వైఎస్సార్ ఆసరా ద్వారా రూ. 20,844 ఈ మూడేళ్లలో అలివేలమ్మకు అందాయి. సీఎం వైఎస్ జగన్ తమకు అన్ని విధాల భరోసా ఇచ్చారని ఆమె హర్షం వ్యక్తం చేసింది. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా జగన్‌కి మద్దతుగా నిలుస్తామని చెప్పింది.

పేదలకు సేవ చేయడంలోనే సంతృప్తి



రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ లింగం నిర్మల తదితరులు

ధర్మవరం అర్బన్: పేదలకు సేవ చేయడంలోనే సంతృప్తి ఉందని పరమపిత వెంకటరమణాచార్య గురువు చారిటబుల్ ట్రస్టు అధ్యక్షురాలు యోగిముక్తేశ్వరి మాతాజి తెలిపారు. ట్రస్ట్ 11వ వార్షికోత్సవం సందర్భంగా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షురాలు యోగిముక్తేశ్వరి మాతాజీ మణిజ్ఞానశ్రీల నేతృత్వంలో సేవా కార్యక్రమాలు చేపట్టారు. పట్టణంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో బుధవారం మున్సిపల్ చైర్‌పర్సన్ లింగం నిర్మల, వైస్ ఛైర్మన్‌లు యర్రగుంట్ల భాగ్యలక్ష్మి, పెనుజూరు నాగరాజు చేతులమీదుగా ట్రస్టు సభ్యులు రోగులకు బ్రెడ్లు, పండ్లు పంపిణీ చేశారు. ప్రతి ఒక్కరూ సేవా గుణం అలవర్చుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ట్రస్టు వైస్ చైర్మన్ అశోక్‌కుమార్, కార్యదర్శి రామంజినేయాచారి, ఉప కార్యదర్శి మల్లికార్జున, కోశాధికారి నాగభూషణ తదితరులు పాల్గొన్నారు.

4న అరుణాచలానికి బస్సు

కదిరి అర్బన్: కదిరి డిపో నుంచి ఫిబ్రవరి 4న తమిళనాడు రాష్ట్రంలోని అరుణాచలం పుణ్యక్షేత్రానికి ప్రత్యేక బస్సు సర్వీసు నడుపుతున్నట్లు డీఎం మైనోద్దీన్ బుధవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. పౌర్ణమి సందర్భంగా గిరి ప్రదక్షిణ జరుగుతుండడంతో ఆ మేరకు బస్సు నడుపుతున్నామన్నారు. 4న రాత్రి 9 గంటలకు కదిరి బస్టాండ్ నుంచి ప్రత్యేక బస్సు బయలు దేరుతుందన్నారు. పెద్దలకు టికెట్ ధర రూ. 860 వసూలు చేస్తారని తెలిపారు. ఫోన్‌పే నంబర్ 9398111522, సర్వీసు నెంబర్ 94755తో కూడా టికెట్ బుక్ చేసుకోవచ్చని ఆయన పేర్కొన్నారు.

అల్ట్రా మారథాన్ రన్‌కు బ్రహ్మరథం

తాడిమర్రి: మండలంలోని గ్రామాల్లో బుధవారం ఆర్డీటీ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన అల్ట్రా మారథాన్ రన్‌కు గ్రామ, గ్రామాన ప్రజలు బ్రహ్మరథం పట్టారు. అనాథ పిల్లల సహాయార్థం స్పెయిన్ దేశానికి చెందిన జాన్‌మాన్యెల్ ఆధ్వర్యంలో నిర్వహించిన అల్ట్రా మారథాన్ బుధవారం తెల్లవారు జామున 5 గంటలకు మండలంలోని రామాపురంలోకి ప్రవేశించింది. ఈ సందర్భంగా మారథాన్ రన్ బృందానికి గ్రామస్తులు పూలమాలలు, డప్పు వాయిద్యాలతో స్వాగతం పలికారు. ఏటీఎల్ రుక్మాంగద, సీఓ లక్ష్మీనారాయణ, సీటీటీలు రామకృష్ణ, సుదర్శనం తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

బాల్య వివాహం అడ్డగింత

నల్లమాడ: మండలంలోని యర్రవంకపల్లిలో ఇంటర్ చదువుతున్న ఓ బాలికకు వివాహం జరిపించేందుకు కుటుంబ సభ్యులు ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుసుకున్న చైల్డ్‌లైన్ 1098 సిబ్బంది బుధవారం అంగన్‌వాడీ సూపర్‌వైజర్ గంగాదేవికి సమాచారం అందించారు. సూపర్‌వైజర్ స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా పోలీసులు బాలిక తల్లిదండ్రులను స్టేషన్‌కు పిలిపించి కౌన్సెలింగ్ ఇచ్చారు.

ముగిసిన ఆలయ వార్షికోత్సవం

బత్తలపల్లి: స్థానిక లలితా త్రిపుర సుందరీ సమేత ఓంకారేశ్వరుని ఆలయంలో మూడు రోజులుగా నిర్వహిస్తున్న నాల్గో వార్షికోత్సవం బుధవారం ముగిసింది. ఉత్సవాల్లో ఎవరికీ ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆలయ శాశ్వత ధర్మకర్త, మాజీ ఎంపీపీ కోటి సూర్యప్రకాష్‌బాబు, జెడ్పీటీసీ సభ్యురాలు కోటి సుధ కార్యక్రమాలను విజయవంతంగా ముగించారు.

విశాఖ ఉక్కు పరిశ్రమ ప్రైవేటీకరణ ఆపాలి

పుట్టపర్తి టౌన్: రాష్ట్రంలో అతిపెద్ద పరిశ్రమగా పేరు పొందిన విశాఖ ఉక్కు పరిశ్రమ ప్రైవేటీకరణ ఆపాలని సీపీఐ, ఏఐటీయూసీ నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం గణేష్ కూడలి నుంచి కలెక్టరేట్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి అనంతరం డీఆర్‌ఓకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సీఐటీయూ డివిజనల్ కార్యదర్శి ఆంజనేయులు, నాయకులు వేమనారాయణ, జయలక్ష్మి, వెంకటనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

నోటు పుస్తకాల పంపిణీ

నల్లమాడ: కొండ్రవారిపల్లి ప్రాథమిక పాఠశాలలో మహారాష్ట్రకు చెందిన సత్యసాయి బాబా భక్తుడు లీలా పాటిల్ బుధవారం 65 మంది విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు, మెండర్లు పంపిణీ చేశారు. విద్యార్థులతో పాటు గ్రామస్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఎంఈఓ వేమనారాయణ, హెచ్‌ఎం పోలయ్య, అంగన్‌వాడీ కార్యకర్త రమణమ్మ, గ్రామస్తులు సూర్యనారాయణరెడ్డి, గోపాల్‌రెడ్డి తదితరులున్నారు.

పేదల సంక్షేమమే ఆర్డీటీ లక్ష్యం

ఓడీ చెరువు: పేద, బడుగు, బలహీన వర్గాల సంక్షేమమే ఆర్డీటీ లక్ష్యమని ఎంఅండ్ఈ డైరెక్టర్ డాక్టర్ హరి అన్నారు. మండలంలోని నవాబుకోట గ్రామంలో ఆర్డీటీ సహకారంతో నిర్మించిన నూతన కమ్యూనిటీ భవనాన్ని బుధవారం ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. కార్యక్రమంలో కదిరి రీజనల్ డైరెక్టర్ శాంతమ్మ, ఏటీఎల్ సుదర్శన్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఉరుసు ప్రారంభం

తలుపుల: స్థానిక కుమ్మరపేటలో హజ్రత్ సయ్యద్ షా బాబా షర్ఫోద్దీన్ ఉరుసు బుధవారం ప్రారంభమైంది. మూడు రోజుల పాటు జరగనుంది. తొలిరోజు రాత్రి స్థానిక అప్పన్న శెట్టి ఇంటి వద్ద నుంచి గంధం బండిని ఊరేగింపుగా తీసుకెళ్లారు.

చేపల చెరువుల వేలం పాట

గాండ్లపెంట: సోమయాజుపల్లి, తూపల్లిలో ఉన్న మూడు చెరువులకు ఈఓఆర్డీ సునీత ఆధ్వర్యంలో సోమయాజులపల్లి గ్రామ సచివాలయంలో బుధవారం వేలం పాట నిర్వహించారు. సోమయాజులపల్లి గ్రామంలోని కొత్తచెరువు రూ.50 వేలు, గండిచెరువు రూ.25 వేలకు అదే గ్రామానికి చెందిన ఫక్కీరప్ప దక్కించుకున్నారు. తూపల్లి మడుగువారిగొంది చెరువును తూపల్లికి చెందిన హైదర్‌వలీ రూ.11,116కు దక్కించుకున్నాడు. తూపల్లి సర్పంచ్ గజ్జల లక్ష్మీదేవమ్మ, గ్రామస్తులు పాల్గొన్నారు.

నల్లమాడ మండలంలో..

నల్లమాడ: యర్రవంకపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని రెండు చేపల చెరువులకు బుధవారం సర్పంచ్ రజనీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో సచివాలయ ఆవరణలో వేలం పాట నిర్వహించారు. యర్రగుంట చెరువును రూ.13 వేలుకు గ్రామానికి చెందిన సూర్యనారాయణ, దిగువ చెరువును రూ. 8 వేలుకు శ్రీనివాసులు దక్కించుకున్నట్లు పంచాయతీ కార్యదర్శి త్రివేణి తెలిపారు.

సీమ పద్మశాలి సంఘం ఉపాధ్యక్షుడిగా నాగభూషణ

ధర్మవరం: రాయలసీమ ప్రాంతీయ పద్మశాలి సంఘం ఉపాధ్యక్షుడిగా ధర్మవరానికి చెందిన గోలి నాగభూషణంను ఏకగ్రీవంగా ఎన్నుకున్నామని అధ్యక్షుడు కొంకతి లక్ష్మినారాయణ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

అంగన్‌వాడీల ధర్నా

కదిరి టౌన్: అంగన్‌వాడీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ బుధవారం స్థానిక ఐసీడీఎస్ పడమర ప్రాజెక్ట్ కార్యాలయం వద్ద సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. సీడీపీఓ వరలక్ష్మికి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో నాయకురాళ్లు మాబున్నీషా, రంగమ్మ, సువర్ణ, రామలక్ష్మమ్మ, పద్మావతి, సీఐటీయూ నాయకులు జగన్మోహన్, ఫాజిల్ తదితరులు పాల్గొన్నారు.

స్కిల్ డెవలప్‌మెంట్ కోర్సులతో ఉపాధి

పుట్టపర్తి: రాష్ట్ర ప్రభుత్వం డిగ్రీలో స్కిల్ డెవలప్‌మెంట్ కోర్సులు ప్రవేశపెట్టిందని, దీంతో విద్యార్థులకు ఉపాధి అవకాశాలు మెరుగ్గా ఉంటాయని బుక్కపట్నం సత్యసాయి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ లక్ష్మయ్య అన్నారు. ఆయన బుధవారం కళాశాలలో తృతీయ సంవత్సరం చదువుతున్న డిగ్రీ విద్యార్థులకు స్కిల్ డెవలప్ మెంట్ కోర్సులకు సంబంధించి పుస్తకాలను పంపిణీ చేశారు.

సమస్యలు పరిష్కరించాలి

పుట్టపర్తి టౌన్: మున్సిపాలిటీలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలు పరిష్కరించాలని మున్సిపల్ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మినారాయణ డిమాండ్ చేశారు. బుధవారం సీఐటీయూ అనుబంధ యూనియన్ నాయకులు మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి అనంతరం కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు. నాయకులు రామయ్య, పెద్దన్న, నరశింహులు, నాగార్జున, రమేష్, కుళ్ళాయిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అభినందన

ధర్మవరం: జిల్లాస్థాయి జూడో పోటీల్లో ధర్మవరం విద్యార్థులు సత్తా చాటారని కరాటే మాస్టర్ ఇనాయత్‌బాషా తెలిపారు. అండర్-14 విభాగంలో బేబి, హేమలత, ఉషరాణి, అండర్-17 విభాగంలో అర్చన మెడల్స్ సాధించారన్నారు. విద్యార్థులను కొత్తపేట మున్సిపల్ బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మేరి వరకుమారి, పీఈటీ అశ్విని, ఉపాధ్యాయులు అభినందించారు. అదేవిధంగా కబడ్డీ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన తానియాను ఉపాధ్యాయులు అభినందించారు.

కర్ణాటకవాసి మృతి

బత్తలపల్లి: రోడ్డు ప్రమాదంలో గాయపడిన కర్ణాటకవాసి మృతి చెందినట్లు ఎస్ఐ టీపీ శ్రీహర్ష తెలిపారు. కర్ణాటక రాష్ట్రం బొమ్మనగొండనకేరేకి చెందిన మల్లిఖార్జున(58) రోడ్డు దాటుతుండగా ఈ నెల 21న బత్తలపల్లి నుంచి అనంతపురం వైపు వెళ్తున్న ఓ బైకు ఢీకొందన్నారు. బళ్లారి ప్రభుత్వాసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మంగళవారం రాత్రి మృతి చెందాడన్నారు.